



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 28 జులై 2025 పేజీలు 8

# కూటమి ద్వారానే రాష్ట్రాభివృద్ధి



## పథకాల అమలుకు కార్యకర్తలే వారధి కావాలి
## పి4లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపు
## జగన్‌రెడ్డి పాలనతో 20 ఏళ్లు వెనకపడ్డాం
## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పంగలూరు మండలం చందలూరులో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలను తెలియజేశారు. చందలూరులో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని బాపట్ల ఎంపి కృష్ణప్రసాద్‌తో కలసి ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ కళావేదికను ప్రారంభించారు. పది మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పేదల సంక్షేమ పథకాలకు ఆద్యులు ఎన్టీ రామారావు అని కొనియాడారు. కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి వాటిని దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని కొనియాడారు. రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, చందలూరు - గంగవరం బీటీ రోడ్డుకు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదే విధంగా పీటీఎం సమావేశం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.35



లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు.

### పి4లో భాగస్వామ్యం కావాలి

సమాజంలో ఉన్నత స్థితిలోలి ఉన్నవారు, అవకాశం ఉన్న వారందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పి4 పథకంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అద్దంకి నియోజకవర్గంలో తన స్నేహితులు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహాయంతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలకే రోడ్లపైకి వచ్చిన వైసీపీ మూకలు నానా యాగీ చేస్తున్నారని మండి పడ్డారు. అధికారం ఉంది కదా అని అన్నీ వదిలేస్తే ప్రమాదంలో పడతామని హెచ్చరించారు. అందుకే ప్రభుత్వం చేసే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వైసీపీ అసత్య, విషప్రచారాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలన్నారు. అనంతరం 10 మంది వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలు అందించారు. చందలూరు పిఎసిఎస్ అధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీధర్‌బాబు, సభ్యులుగా వట్టెం శేషయ్య, మాగులూరు సుబ్బారావులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో

మిగతా 6లో



## కూటమిపై బ్లూ మీడియా
# దుష్ప్రచారం

### జగన్ పేపర్‌లో తేదీ, చికెన్ రేట్ తప్ప ఏదీ వాస్తవం ఉండదు
### ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం సుపరిపాలన
### ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టళ్లల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతులు
### మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా అదే పనిగా విషం చిమ్ముతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండి పడ్డారు. ఆదివారం తూర్పునాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు మంచి చేస్తున్న మా ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా విషం చిమ్ముతోంది. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మేం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంటే బ్లూ మీడియా పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు చేస్తున్నామని,

మిగతా 6లో





# ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శం

**జిల్లాలో పర్యటించిన కేరళ బృందం**

**దొడ్డవరం, పాదర్తి, కొత్తపట్నం గ్రామాల్లో ప్రకృతి పంటలు సందర్శన**

మద్దిపాడు, కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై లోతైన అవగాహన, శిక్షణ కోసం కేరళ రాష్ట్రం నుంచి వచ్చిన 34 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి బృందం ప్రకాశం జిల్లాలో ఆదివారం పర్యటిం చారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బృందం సందర్శించింది. ఇక్కడి రైతులు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులను ఎంతగానో ప్రశంసించింది. కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన్ కేంద్రాల నిపుణులు, రైతు మెంటార్ ట్రైనర్లతో కూడిన ఈ బృందం జూలై 26 నుండి 29 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తోంది. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా డిపిఎం సుభాషిణి నేతృత్వంలో కేరళ బృందం ప్రకాశం జిల్లా లోని పలు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. ముందుగా మద్దిపాడు మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు పొలాన్ని పరిశీలించారు. రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో 20 రకాల పంటల వైవిధ్యంతో సాగు చేస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ప్రకృతి

మిగతా 6లో

# పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలి

## మంత్రి స్వామి, ఎంపి మాగుంటలకు రైతు సంఘం ప్రతినిధుల బృందం వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్జీనియా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ప్రతినిధులు ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని క్యాంపు కార్యాలయంలో, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని నివాసం కలిశారు. ఈ సందర్భంగా వారు పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. వర్షాభావం, పంట దిగుబడి తక్కువగా రావడం వల్ల ఈ సంవత్సరం అధికంగా లోగ్రేడ్ పొగాకు ఉత్పత్తి అయ్యిందని, అయితే

మిగతా 6లో





# కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి: ఎమ్మెల్యే వేగేశన



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు యువత పెద్ద పెద్ద కలలు కనాలని వాటిని సహకారం చేసుకునేలా పట్టుదలతో ఉన్నత విద్యలు అభ్యసించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వ కాలువ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాల వేసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు యువత పెద్ద పెద్ద కలలు కనాలని వాటిని సహకారం చేసుకునేలా పట్టుదలతో ఉన్నత విద్యలు అభ్యసించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి, నిగర్వి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ ఆ మహోన్నత మానవతావాది సేవలను స్మరించుకుందాం అని అన్నారు. భారత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు గడించారని శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అని అన్నారు. తనదైన వ్యక్తిత్వం, ప్రసంగాలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారని వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, పటాన్ రాజేష్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం: వేజండ్ల

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: నేటి యువతకు ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం అని బాపట్ల రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ సమీపంలో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రోటరీ క్లబ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు సీనియర్ రోటరీ సభ్యులు ఇ.హరిబాబు, శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, ఎల్ పి కుమార్, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలాంకు నివాళులర్పించిన మాజీ సైనికులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారతదేశ రక్షణ రంగానికి దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలు ఎనలేనివి అన్నారు రాష్ట్ర మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన మన మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10 వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వ కాలువ సెంటర్లో గల వారి విగ్రహానికి మాజీ సైనికుల తో కలిసి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ కమిటీ చైర్మన్, రైల్వే బోర్డు మెంబర్ పఠాన్ రాజేష్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, పి రాధాకృష్ణ మూర్తి, డి వెంకటేశ్వర్లు, అదే కిషోర్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



## కలాం పాత్ర అద్వితీయం: సాయిబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనది అని తెలియజేశారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు. కలాం 10వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ఏజెంట్ ల సంఘం అధ్యక్షులు తోట కృష్ణమూర్తి, యాసిన్, నాగేంద్ర ప్రసాద్, నర్రా శ్రీనివాస రావు, మున్నా బాబు, సురేష్, జిడుగు బాలకోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## పల్లపట్ల గ్రామంలో రోడ్డు ఆక్రమణ తొలగింపు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లపట్ల పంచాయితీ పట్టపువారిపాలెంలోని పంచాయితీ రోడ్డును ఆ గ్రామ స్తులకు ఆక్రమణకు గురి అవ్వడంతో ఆ రోడ్డు ఆక్రమణ తొలగించి సీసీ రోడ్డు నిర్మింపజయాలని గత కొన్ని సంవత్సరాల నుండి నాయకులు, పంచాయితీ అధికారులు ముందుకొచ్చినప్పటికీ ఆక్రమణదారులు ఆక్రమించుకున్న రోడ్డును ఖాళీ చేయ కుండా కోర్టును ఆశ్రమించారు. ఎట్టకేకలకు హైకోర్టు ఆదేశాల ప్రకారం నిజాంపట్నం ఎస్సై కే. తిరుపతిరావు, డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, పల్లపట్ల పంచాయతీ కార్యదర్శి శివలీల రోడ్డు ఆక్రమణ తొలగించి ఆ ప్రాం తమంతా శుభ్రం చేశారు. కార్యక్రమంలో పోలీస్, పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఇఏడబ్ల్యూఏ అధ్యక్షులుగా తోట కృష్ణమూర్తి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా తోట కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణంలోని స్థానిక ఎన్జీవో రిక్రియేషన్ సెంటర్ సమావేశ మందిరంలో భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులుగా తోట కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా నర్రా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా తిమ్మిడి శ్రీనివాసరావు, కార్యదర్శిగా మువ్వా రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా షేక్ సుభాని, కోశాధికారిగా ఒంగోలు రత్తయ్య తో పట్టు మొత్తం 18 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీలోని ప్రతి ఒక్కరిని బిజెపి నాయకుడు సలహాదారుడు బాబు నాగేంద్రం సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు తోట కృష్ణమూర్తి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఆదరించి ప్రేమ ఆదరాభిమనాలు చూపించి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులతోపాటు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, సలహాదారులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు ఎమ్మెల్యే ఆనందబాబు మండలంలో పర్యటన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాలలో వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద బాబు సోమవారం పలు గ్రామాలలో విస్తృత పర్యటన చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఉద్యాన శాఖ మరియు అజంత సోయా లిమిటెడ్,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు గారి ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్య క్రమం, భట్టిప్రోలు,అద్దెపల్లి మరి యు ఐలవరం చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం గం 3:00 లకు ఐలవరం గ్రామం లో చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ ఆనంద బాబు చేతుల మీదుగా జరుగుతుందన్నారు. సాయంత్రం గం 4:00 లకు సూరేపల్లి శివారు వేమవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం గం 5:00 లకు కోనేటిపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు ఆనందబాబు పాల్గొంటారని కావున భట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయ గలరని సాయిబాబా కోరారు.

## ప్రభుత్వానికి ఎరువుల కొరత పట్టదా!



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: రాష్ట్రం లోని రైతుల ప్రయోజనాలను కాపాడడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో లేక రైతులు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు లంకా శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగు ప్రారంభమైన ఇంతవరకు రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులోకి రాలేదన్నారు. ప్రైవేటు వ్యాపారస్తులకు ఎరువులు ఇవ్వడం లేదని,అది కాక ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా అందించాల్సిన ఎరువులు ఎక్కడా అందుబాటులో లేవన్నారు. ఎరువులు దొరకక రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణం ప్రభుత్వం స్పందించి రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సాగుకు ముందే అందించాల్సిన రైతు భరోసా ఇంతవరకు కూటమి ప్రభుత్వం రైతులకు అందించలేదన్నారు. వైసిపి ప్రభుత్వం కంటే రైతు భరోసా రూ 20,000 లు అందిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచిన రైతు భరోసా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు.



## గ్రామదేవతకు సారె సమర్పించిన ఆర్యవైశ్య మహిళలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు శ్రావణ మాస పర్వదినం సందర్భంగా గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారికి సారెను ఆదివారం సమర్పించారు. ఉదయం 9 గంటలకు మహిళలు పూజా సామాగ్రితో గ్రామోత్సవంను మేళ తాళాలతో ప్రారంభించి అద్దేపల్లి-భట్టిప్రోలు అమ్మవారి చెట్టుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఉన్న పోతురాజు శిల ల వద్ద పూజలు చేసి,అనంతరం గ్రామ దేవత శ్రీ పార్వతి అమ్మవారి కోవెలకు వెళ్లి,నైవేద్యాలు చెల్లించి, మొక్కుబడులను సమర్పించి అమ్మవారి పారాయణంను ఆలపించారు. ఈ కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం సభ్యులతో పాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,శుక్రవారో త్సవ కమిటీ నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి లు పర్యవేక్షించగా,మాటూరు గృహలక్ష్మి, తూనుగుంట్ల లక్ష్మీపార్వతి,మద్దుల నలిని తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు,పురుషులు విచ్చేశారు.



## స్మార్ట్ మీటర్లతో ఆర్థిక దోపిడి: సిపిఐ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం భట్టిప్రోలు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో అదాని కంపెనీ ప్రజలను ఆర్థిక దోపిడి చేసేందుకు ప్రభుత్వం బాటలు వేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తే పగలగొట్టండి అంటూ పిలుపు నివ్వడమే కాక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచమని ట్రూఆఫ్ చార్జీలను రద్దు చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ,ప్రజల సొమ్మును దోచిపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నాగాంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాస రావు,ఎఐవైఎఫ్ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలు అస్తవ్యస్థం.. దోమల బెడద



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో ప్రజలు దోమలు బెడదతో అల్లాడిపోతున్నారు. మురుగు కాలవలు ఎక్కడకక్కడ పేరుకుపోయి వర్షపు నీరు చేరి నివాస గృహాలలోకి దుర్వాసన వెదజల్లుతుంది. చీమకుర్తిలో మంచినీటి పైపులైన్ కొరకు కొన్ని వీధులలో సిమెంట్ రోడ్లను పగలగొట్టి సరైనటు వంటి ప్రామాణికాలను ప్రకటించకుండా మురుగు నీళ్లల్లో మంచినీటి పైపులైను నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నిర్వాకం... పైపులైన్ కొరకు రోడ్డు తవ్విన మట్టిని సైడ్ కాలవల్లో నింపేసి ఎక్కడకక్కడే మురుగు నీరు నిలబడి పోయేలా నిర్లక్ష్యంతో వదిలివేశారు నివాస గృహాల మధ్య సైడ్ కాలవలోని మురుగునీరు ప్రవాహానికి అవకాశం లేకుండా పోవడంతో ఇంటి వినియోగ వృధానీరు సైడ్ కాలములోని మట్టిలోకి చేరి దుర్వాసన వెదజల్లుతూ గత 20 రోజులకు పైగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ఉంది. పైగా మురుగునీరు కూడా మంచినీటి కొరకు ఏర్పాటుచేసిన పైపులైన్లోకి చేరిపోయింది. సైడ్ కాలువలోని మట్టిని తక్షణమే తొలగించి మురుగునీరు వెళ్లిపోయాలా సంబంధిత శాఖల అధికారులు కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టవలసి ఉన్నా నేటికీ వాటి వైపు కన్నెత్తి చూడకుండా ఉన్నారు. ప్రతిరోజు వర్షాలు పడుతూ నివాస గృహాలలో దుర్వాసన దోమల బెడద ఉధృతంగా కొనసాగుతుంది. ఈ నిర్లక్ష్యానికి బాధ్యత ఎవరు అనేది ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికే అధికారులకు అనేకమంది సంబంధిత వీధిలోని ప్రజలు తెలియజేసినప్పటికీ కాంట్రాక్టర్‌కు చెప్పి చేతులు దులుపు చేసుకుంటున్నారు. కాంట్రాక్టర్ ఆ వైపు కన్నెత్తి చూడకుండా వెళ్లిపోయారు. ఇదే నిర్లక్ష్యపు ధోరణి మరి కొద్ది రోజులు కొనసాగితే మురుగు వాసన దోమల బెడద ఉధృతమై సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే సంబంధితశాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సిందిగా సుబ్బారెడ్డి, పుల్లయ్య, రమణారెడ్డి, రమణ, వెంకట్రావు పాటు స్థానికులు కోరుతున్నారు.



## ముప్పవరం బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రారంభం

పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్నో సంవత్సరాల కల ముప్పవరం గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను గుర్తించి ముప్పవరం గ్రామంలో బైపాస్ రోడ్డు ను నిర్మించడానికి భూమి పూజ చేసినట్లు మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పవరం గ్రామంలో బైపాస్ రోడ్డుకు భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజలు ఇబ్బంది తొలగించడానికి బైపాస్ రోడ్డు ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుకపల్లి ఏడుకొండలు, జాగర్లమూడివారిపాలెం సొసైటీ అధ్యక్షులు అల్లంనేని బ్రహ్మానందం, పంగులూరు మండల డి.సి చైర్మన్ కుక్క పల్లి ఆంజనేయులు ముప్పవరం గ్రామ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## క్లౌడ్ 9 స్నూకర్స్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరవ రోడ్డులో అంబవరం గ్రామానికి చెందిన కొండా విజయ్ నూతనంగా ఏర్పాటుచేసిన క్లౌడ్ 9 స్నూకర్స్‌క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్నూకర్స్ ఆటను ఆడి ఎమ్మెల్యే సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంబవరం టీడీపీ నాయకులు వీర్ల అల్లూరయ్య, దప్పిలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే ఇంటూరి నివాళి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లవరపు సుబ్బా రెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం వారి స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అమ్మనబ్రోలు రమేష్, తొట్టెంపూడి మాల్యాద్రి బడితల శివప్రసాద్, మల్లవరపు కోటిరెడ్డి, జాజల రవి, మిరియం మల్లికార్జున, రావినూతల రమేష్, కందగడ్ల బ్రహ్మయ్య, గురవయ్య, ప్రభాకర్, నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామరావుకు ఘన సన్మానం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పర్చూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగం ఆధ్యక్షులుగా మార్కాపురం వెంకట రామారావు నియామకం సందర్భంగా ఆదివారం చిన్నగంజాం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి, మండల వైసీపీ నాయకులు రామారావుని అభినందించారు. ఈ సందర్భంగా మార్కాపురం వెంకట రామారావు, మున్నం వెంకట నాగేశ్వరరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ మాజీ డైరెక్టర్ కొల్లాటి ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షుడు మేడికొండ సునీల్, మండల సెక్రెటరీ అసోది సూరినారాయణ రెడ్డి, గుమ్మడి ఉమా మహేశ్వరరెడ్డి, బాంబె శ్రీనువాసులు, వాటుపల్లి రాములు, సోషల్ మీడియా కో కన్వీనర్ పఠాన్ సైదా, వాటంబీటి శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అధికారులకు సన్మానం



మార్టూరు, మేజర్‌న్యూస్: కార్గిల్ దివాస్ దినోత్సవం సందర్భంగా మార్టూరు గ్రామంలోని ఎఫర్ట్ కార్యాల యంలో మిలటరీ రిటైర్డ్ అధికారులను రోటరీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కాశీమళ్ళ రూబెన్, ప్రత్తిపాటి హనుమంతరావు కళ్ళం నరేంద్ర కుమార్ రెడ్డి, బాచిన వెంకట రామారావు మార్టూరు రోటరీ క్లబ్ తరఫున సన్మానించారు. ఉద్యోగ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలు వివరించారు. మిలట్రీ అంటేనే క్రమశిక్షణ కూడిన పని ధైర్యసహసాలతో ప్రతి పనిని బాధ్యతాయు తంగా విజయవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివ రావు, కార్యదర్శి చెరుకూరు నాగేశ్వరరావు, కోశాధి కారిగా గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, క్లబ్ ముఖ్యులు జాష్టి వెంకట మోహన్‌రావు, మాజీ అధ్యక్షులు, రోటీరియన్స్ పాల్గొన్నారు.

## కొమ్మమూరు కెనాల్‌కు మరమ్మతులు చేయండి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్మూరు కెనాల్ నుండి స్టువర్ట్ పురం, బోయినవారిపాలెం కెనాలకు పంటనీటి కాలువలను వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. సందర్భంగా కెనాల్ దగ్గర పరిస్థితులను పూర్తిస్థాయిలో ఆయన పరిశీలించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుందని ఈ సమయంలో సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని చెప్పారు. కొమ్మమూరు కెనాల్ దగ్గర ఉన్న నాలుగు తలుపులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అందులో రెండు తలుపులను ఇసుక బస్తాలతో మూసివేశారని అవి కూడా సక్రమంగా లేవన్నారు. దీనికారణంగా సాగునీరు సక్రమంగా రాదన్నారు. ఈ పంట కాలువ కింద ఆయకట్టు బోయినవారిపాలెం ఈపురుపాలెం విజయనగర కాలనీ పేరాల, తోటవారిపాలెంలో పంపింగ్ స్కీం కలిపి సుమారుగా 25వేల ఎకరాలు ఆయకట్టు ఉందన్నారు. ఈ విధంగా తలుపులు పాడై పోవటం వల్ల సాగునీరు అందక రైతులు చాలా ఇబ్బంది పడతారని కాబట్టి వెంటనే నీటిపారుదల శాఖ అధికారులు తలుపులను బాగుచేయాలన్నారు. కార్యక్రమంలో చీరాల మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బాపట్లలోని ఎన్జీవో హోంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్లలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్స్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వెంచర్ సభ్యులు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్‌గా తోట కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా నర్రా శ్రీనివాసరావు, సెక్రటరీగా మువ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీగా ఎస్కే సుభాని, ట్రెజరర్‌గా ఒంగోలు రత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా గౌరవ అధ్యక్షులుగా తిమ్మడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు.




## అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాగసముద్రం నివాసి బి.విష్ణువర్ధన్ అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ పంచాయతీలోని నవోదయ స్కూల్ దగ్గర్లో అడవి ప్రాంతంలో జరిగింది. తర్లుపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మృతుడు బద్దెపూడి విష్ణువర్ధన్(35) రాగసముద్రం గ్రామానికి చెందిన వాడని తెలిపారు. నవోదయ పాఠశాల దగ్గరలో ఉన్న అడవిలో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు తమకు ఆదివారం సమాచారం అందిందని, సమాచారం అందిన వెంటనే ఏఎస్ఐ నాగలక్ష్మి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని దోసకాయలపాడు గ్రామం లో పోలేరమ్మ కొలుపులు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.



## నిశ్చితార్థ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని కడియాల కుటుంబానికి అత్యంత ఆప్తులు గ్రందే వెంకట గోవర్ధన్ బాబు, రజినిల కుమార్తె వర్షిణి, అజయ్ రాజ నిశ్చితార్థ వేడుకలో ఆదివారం టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు




డాక్టర్ కడియాల వెంకటేశ్వర్రావు, దర్శి టిడిపి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గుంటిగంగలో భక్తుల సందడి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ ప్రకాష్ రావు పంతులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారి పూజారి మెట్టల బాలరాజు యాదవ్, పి.విజయలక్ష్మి అమ్మవారిని పసుపు కుంకుమ అర్చనలతో పూలదండలతో, నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి బ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ కే.గురుబ్రహ్మాం, రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు అన్ని ఏర్పాట్లు చేశారు.



## సహకార సంఘాల ద్వారా అన్నదాతలకు మేలు: ఎమ్మెల్యే

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల ద్వారా అన్నదాతలకు మేలు జరుగుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. ఆదివారం అప్పికట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. అధ్యక్షులుగా ఆచంట విజయ్, డైరెక్టర్స్ గా కోటేశ్వరరావు కాలేషా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు రైతులకు అందుబాటులో ఉంటూ మీయొక్క సహాయ సహకారాలు అందించాలన్నారు. నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల మండలం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు చింత గుంపుల అమర్నాథ్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో యువతకు బంగారు భవిష్యత్తు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని కూటమి పాలనలో చదువుకున్న యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం గిద్దలూరు మండలంలోని కంచిపల్లె గ్రామం, కృష్ణంశెట్టి పల్లె గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో కోటి 35 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గోరా నాగభూషణం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 55,100లు చెక్కును వారి సతీమణి గోరా నారాయణమ్మకి అందచేశారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి లక్షల కోట్లు దండుకున్నారన్నారు. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అన్నీ వర్గాలను నట్టేట ముంచాడని అధికారంలోకి వచ్చిన నాటి నుండి అక్రమ కేసులు, అరాచక పాలన తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ ఇంటికి సంక్షేమం అందించిందని రైతులు, మహిళలు, యువత, భవిష్యత్తుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, సర్పంచులు రాజమ్మ, రామసుబ్బారెడ్డి, శేషగిరి, రాజగోపాల్, పాలుగుళ్ళ హనుమంత రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, పగడాల శ్రీనివాసులు, చెన్నబోయిన రామకృష్ణ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 31 మంది లబ్ధిదారులకు రూ.19,51,670లు విలువ చేసే చెక్కులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలలో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా ఈ ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

**డాక్టర్ అబ్దుల్ కలాం సేవలు మరువ లేనివి**

మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలాం జీవితం నుంచి యువత ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, నంబుల వెంకటేశ్వర్లు, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, కె.మారుతీ కుమార్, సురేష్, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లింగంగుంటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే బిఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగంగుంట గ్రామంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యలను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మన్నం కృష్ణ, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు, మండవ వెంకటస్వామి, నల్లూరి నరసింహారావు, పాలేపు చందు, సుధాకర్, దమ్ము లక్ష్మి నారాయణ, ప్రసన్న కుమార్, సురేష్, దాసరి రమేష్, గోరంట్ల చిరంజీవి, జనసేన అరేం వెంకటేశ్వర్లు, గట్టినేని అయ్యన్న, దుగ్గినేని నరసింహారావు, మొనపాటి రామకృష్ణ, గడ్డం రవి, ముల్లూరి మురళి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రిస్టియన్ పాలెంలో సీసీ రోడ్డు ప్రారంభించారు.

## టైప్ పరీక్షలకు 54 మంది హాజరు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టైప్ పరీక్షల్లో 54 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపర్డెంట్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారము రేపల్లె కేంద్రములో నిర్వహించిన టైప్ రైటింగ్ పరీక్షలకు ఇంగ్లీషు లోయర్ 30 మంది, హయ్యర్ 15మంది, జూనియర్ గ్రేడ్ 7గురు, తెలుగు హయ్యర్ ఒకరు, లోయర్ ఒకరు వెరసి మొత్తము 54 మంది పరీక్షలకు హాజరైనారన్నారు . పరీక్షల పర్యవేక్షణ అధికారిగాడేవిడ్ రాజు వ్యవహరించారని తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షునిగా వెంకటేశ్వరరావు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూచినపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షునిగా దాసరి వెంకటేశ్వరరావు (డివిఆర్), మరియు డైరెక్టర్ గా కేసన పగిడియ్య ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూచినపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా అనగాని శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ దాసరి వెంకటేశ్వరరావు సకాహార పరపతి సంఘ అధ్యక్షునిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసుకోవటం ఆనందనీయమన్నారు. నూతన అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ నాపై నమ్మకంతో ఇంతటి పదవి బాధ్యత అప్ప చెప్పినందుకు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సకాలంలో ఎరువులు, విత్తనాలు కొరత రాకుండా చూస్తానని మరియు పార్టీలకు అతీతంగా రైతులకు తన సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ప్రసంగించారు. అనగాని శివప్రసాద్ రాకతో ఆయనకు మహిళలు, గ్రామ ప్రజలు పూల వర్షం కురిపించి గజమాలతో సత్కరించి ఆహ్వానించారు. దాసరి వెంకటేశ్వరరావు వారి సతీమణి నాగమణి దంపతులను పూలదండలు దుశ్యాలవాలతో సత్కరించారు. అనగాని శివప్రసాద్ రాకతో మహిళలు, నాయకులు, గ్రామ ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, నాయకులు కేసన రామకృష్ణ, మంత్రి పాలెం సాంబశివరావు, గుడార వెంకయ్య, మరియు మహిళలు, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజలకు సుపరిపాలన అందించటమే కూటమి లక్ష్యం:ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజలకు సుపరిపాలనను అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గిద్దలూరు మండలం దిగువమెట్ట తాండాలో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు. మహిళలు, ప్రజలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలియచేయగా వాటిని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామసభలో వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు కళ్ళబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించారని, జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో వెనుకబడిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్‌రెడ్డి, రిటైర్ డీఎస్పీ బాలాజీ నాయక్, బూత్ ఇంచార్జ్ శ్రీనివాస నాయక్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రంగంలో ఆదర్శ సుపరిపాలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలుచేసి హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం సంక్షేమపాలన దేశానికి ఆదర్శ సుపరిపాలన అని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) సూచనలతో ఆదివారం మండల కేంద్రమైన సీఎస్‌పురం పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించి



ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో దేశానికి అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శంగా నిలిచినట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి, పోకల మాల్యాద్రి, దాసరి మల్లికార్జున, రేనాటి వెంకటేశ్వర్లు, బోయిన మాల కొండయ్య, షేక్ రజ్జాబ్ బాషా, బోయిన రాయుడు, తోట రవి, మన్నేపల్లి రవి కుమార్, వి.హనుమంతు, రుసుంషాన్, బిటిరెడ్డి, యం.శ్రీనివాసులు, రాయిని వెంకటేశ్వర్లు, దర్శి ఆదినారాయణ, చీపి శ్రీను, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# కనిగిరిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం: మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం ప్లాస్టిక్ రహత పట్టణంగా ఉండేందుకు వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పురపాలకసంఘం పరిధిలోని ఒంగోలు బస్టాండ్, తీగలగొంది, పామూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని చికెన్, మాంసం దుకాణాలలో ప్లాస్టిక్ కవర్ల గురించి అవగాహన కార్యక్రమమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకై వ్యాపారులు తమ వంతు పాత్ర వహించాలని కోరారు. దుకాణదారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే నష్టాల గురించి




అవగాహన కల్గించారు. మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్చాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పట్టణంలోని కిరాణ షాపులు, కూరగాయలు, మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్లాస్టిక్ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా జౌళి, నార గుడ్డ సంచులను ప్రతిరోజు కూరగాయలు ఇతర సరుకుల కోసం వాడుకుంటూ పర్యావరణహితానికై తోడ్పడాలని సూచించారు. మాంసం దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు బదులు టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకున్న వారికి కేజి చికెన్ 5 రూపాయలు, మటన్‌కు 10 రూపాయలు బోర్డులు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా టిఫిన్ బాక్స్‌లలో మాంసం తీసుకెళ్లడం శుభపరిణామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ శానిటరీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ తరాల ఆదర్శ ప్రాయులు, క్షిపని పితామహుడు, భారత రాష్ట్రపతిగా సేవలందించిన ఏపిజే అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా రోటరీ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీఅధ్యక్షులు జాస్తి వెంకటమోహన్‌రావు, తాళ్లూరు సాంబశివరావు, షేక్ షేక్ ఖాజా హుస్సేను, కొర్రపాటి కాజా రావు, చెన్నుపాటి బసవ రాములు, సీనియర్ రొటీరియన్స్ కోయిలమూడి హనుమంతరావు మాస్టర్, మోటుపల్లి అంకయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన యువనేత మన్నేపల్లి కార్తీక్



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: శనివారం రాత్రి సిఎస్‌పురం పట్టణానికి చెందిన ప్రముఖులు పోకలమాల కొండయ్య కుమారి దంపతుల కుమార్తె మౌనిక రవికుమార్ వివాహ వేడుకల సందర్భంగా సీఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు పలువురు అభిమానులు పాల్గొని నూతన దంపతులు రవి కుమార్ మౌనికలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్తిక్ వెంట పలువురు పాల్గొన్నారు.

## మండల జెవివి నూతన కార్యవర్గం ఎన్నిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పామూరులో జరిగిన పామూరు, సిఎస్‌పురం మండలాల కౌన్సిల్ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా మండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడుగా షేక్ గౌస్ బాషా, గౌరవాధ్యక్షుడుగా పి.యం.రసూల్, ప్రధాన కార్యదర్శిగా జె.వెంకటరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జెవివి నూతన కార్యవర్గ కమిటీకి జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టి.చెన్నకృష్ణ, వి.మాలకొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి,శంకర్, అబ్దుల్, బాషా, తిరుపతిరెడ్డి పలువురు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ‘పి4’లో జేసి గోపాలకృష్ణ ముందంజ

- మల్లవరం దళితవాడ గొల్లిపాటి మరియమ్మ కుటుంబాన్ని దత్తత
- ఇంటి నిర్మాణానికి భూమి పూజ
- అన్ని విధాలుగా అండగా ఉంటానని కుటుంబానికి జేసి భరోసా

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ–4, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగతంగా తాను కూడా పేదలకు అండగా నిలుస్తానని అంటూ జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ముందుకు వచ్చి ఇటీవల మద్దిపాడు మండలం మల్లవరం గ్రామంలోని దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని దత్తతు తీసుకుని మల్లవరం గ్రామాన్ని సందర్శించి ఆ కుటుంబసభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకోవడం జరిగింది. తన భర్త చనిపోయారని, కుమార్తె, కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంతఇల్లు కూడా లేకపోవడంతో తల్లి దండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి



తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీను నెరవేరుస్తూ ఆదివారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల మల్లవరం గ్రామాన్ని సందర్శించి మరియమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. పేదరికం నుంచి మరియమ్మ కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి, హౌసింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శం



**మొదటి పేజీ తరువాయి** వ్యవసాయంలో కీలకమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలను రైతు ఎలా అనుసరిస్తున్నారో, పంటల ఎంపికలో ఆయన అనుసరించిన పద్ధతిని బృందం సభ్యులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పంటల వైవిధ్యాన్ని, దాని ద్వారా సాధిస్తున్న విజయాలను బృందం ఎంతగానో మెచ్చుకుంది.

### పాదర్తిలో పర్యటన

ఆ తర్వాత కొత్తపట్నం మండలం పాదార్తి గ్రామంలో రైతు మస్తాన్ సాగు చేస్తున్న ఏ-గ్రేడ్ వేరుశెనగ పంటను కేరళ బృందం వీక్షించింది. మస్తాన్ అనుసరిస్తున్న అంతర పంటలు, సరిహద్దు పంటల ప్రయోజనాలను బృందం తెలుసుకుంది. వీటి ద్వారా అదనపు ఆదాయాన్ని ఎలా పొందుతున్నారో రైతు వివరించారు. ఈ పర్యటన ద్వారా తాము ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నామని, వీటిని కేరళలోని రైతులకు కూడా తెలియజేసి, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహిస్తామని వారు పేర్కొన్నారు. తదుపరిగా హార్టికల్చర్ పంటలలో పిఎండిఎస్ విధానాన్ని అనుసరిస్తున్న కొత్తపట్నం మండలానికి చెందిన రైతు కాటా సురేంద్ర పొలాన్ని బృందం సందర్శించింది. ఆయన పొలంలో వానపాముల వృద్ధి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా తీసుకుంటున్న శ్రద్ధను బృందం ప్రశంసించింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో నేల జీవవైవిధ్యం నిర్వహణలో ఈ విధానం ఎంతగానో సహకరిస్తుందనే విషయం వారికి అవగాహనగా ఏర్పడింది. తదుపరి, కొత్తపట్నం గ్రామానికి చెందిన మల్లేశ్వరి బయో-రిసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఘన జీవామృతం తయారీ ప్రక్రియ, విత్తన శుద్ధి చర్యలపై ప్రాక్టికల్ డెమోను ప్రత్యక్షంగా చూశారు. శిక్షణలో భాగంగా వీటికి సంబంధించిన వివరాలను బృందం లోతుగా గ్రహించింది. ఈ ఫీల్డ్ విజిట్ కార్యక్రమంలో కేరళ బృందంతో పాటు రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి.వి. రాయుడు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలి


**మొదటి పేజీ తరువాయి** కొనుగోలుకు సరైన ధరలు లభించడం లేదని వారు వివరించారు. రూ. 20,000 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు.ప్రతి బేరన్ కు రూ 5లక్షలు నుంచి రూ 6 లక్షలు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ సాయంగా 1000 కోట్ల రూపాయలు విడుదల చేసి, లోగ్రేడ్ పొగాకు ప్రభుత్వ సంస్థల ద్వారా కనీస ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ 1000 కోట్లు కేటాయించాలని కోరారు. కనీసంగా రూ.20000 ధరకు క్వింటాళ్లను కొనుగోలు చేయాలని, అదనపు పొగాకుపై పెనాల్టీలు రద్దు చేయాలని,కోటా పూర్తయ్యాక వెంటనే అదనపు కొనుగోలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్వామి స్పందిస్తూ అదనపు పొగాకు పంటపై పెనాల్టీలు వసూలు చేయొద్దని బోర్డు అధికారులకు సూచించామన్నారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోళ్ళ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్ర మంత్రి వర్గంలో చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు, ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, కిలారి పెద్దబ్బాయి, కనపర్తి సుబ్బారావు, రైతులు పోలవరపు జనార్ధన్, చుండూరు శేషయ్య, షేక్ సైదా వలి,గొల్లపల్లి సురేష్, చెరుకూరి వాసు, గాలి నాగేశ్వరరావు, దాసరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## కూటమిపై బ్లూ మీడియా దుష్ప్రచారం

**మొదటి పేజీ తరువాయి** 80 శాతం పనులు పూర్తయ్యాయి. వైసీపీ హయాంలో హాస్టళ్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులిచ్చిన పాపానపోలేదు. గత 5 ఏళ్లలో ఒక్కరోజైనా జగన్ విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించాడా.. హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలన్న ఆలోచన జగన్‌కి ఎందుకు రాలేదు.. మేం విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నాం. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మొటిక్ కిట్స్ ఇవ్వనున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాకొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం. గత విద్యా సంవత్సరంలో అనారోగ్యానికి గురైన సుమారు 20 మందికి పైగా విద్యార్థులను ప్రత్యేక వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట వేస్తున్నాం. విద్యార్థులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే వైసిపి బ్లూ మీడియా అక్కసు వెళ్లగక్కుతోంది. పేపర్‌లో డేట్, చికెన్ రేట్ తప్ప ఏదీ వాస్తవం ఉండదని, స్మోకింగ్ ఆరోగ్యానికి ఎంత హానికరమో, బ్రేకింగ్ సమాజానికి కూడా అంతే హానికరమని మంత్రి స్వామి అన్నారు.







## శుభ కార్యాలయాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదివారం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 34వ డివిజన్ సంబశివ నగర్‌లో గల్ల రామచంద్ర రావు శ్రీభ్రమరా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని గాంధీ పార్క్ నందు ఏర్పాటు చేసిన వసంత ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించారు. అక్కడ నుండి నగరంలోని అంజయ్య రోడ్డు నందు జంగమ ఆరామక్షేత్రం ప్రారంభోత్సవం, 49వ డివిజన్ టీడీపీ కార్యాలయం పక్కన అమరావతి టీ స్టాల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని ఏ1 ఫంక్షన్ హాల్ నందు బొమ్మిశెట్టి శంకర్‌రావు మనమరాలు కేశఖండన కార్యక్రమం



లో పాల్గొన్నారు. విష్ణుప్రియా ఫంక్షన్ హాల్ నందు యండ్లూరి వెంకట్రావు మనమరాలు ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం బృందావనం ఫంక్షన్ హాల్ నందు మార్నెని సుబ్బారావు మనమ రాలు ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. గుడిమెల్లెపాడు గ్రామం నందు నల్లూరి శ్రీనివాసరావు గారి కుమారుని ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని ఎస్‌జీవీఎస్ ఫంక్షన్ హాల్ నందు మాటూరి వెంకట కృష్ణారెడ్డి కుమారుని వివాహ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. అక్కడ నుండి ఒంగోలు మండలం దేవరంపాడు హరిజనవాడ నందు కొక్కిలగడ్డ ప్రభాకరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా నిర్వాహకులు ఎమ్మెల్యే దామచర్లకు ఘన స్వాగతం పలికారు.

ఈ శుభ కార్యాలకు విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు, ఆయా డివిజన్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## కూటమి ద్వారానే రాష్ట్రాభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, పెంట్యాల రాధాకృష్ణ, ఎంపీటీసీ వాసవి, చందలూరు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మురకొండ సుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పార్టీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, గరిమిడి జగన్మోహన్రావు, వలపర్ల సుబ్బారావు, నార్న





శ్రీకాంత్, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, గుర్రం రాజశేఖర్, అమర్తపూడి చిన్న, కోమటి ప్రసాద్, పచ్చవ శ్రీనివాసరావు, గొల్లపూడి ఆంజనేయులు, గొట్టిపాటి కాజా స్వామి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గొట్టిపాటి రత్నకుమారి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, గుడిపాటి సుబ్బారెడ్డి, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ చుండూరు రవిబాబు అన్నారు. ఆదివారం నల్లూరి గార్డెన్స్ ప్రక్కన నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే కాలంలో వైసీపీ అధికారంలోకి వస్తుందని జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కళామందిరం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చుండూరు రవి మాట్లాడుతూ పోలీసులు కార్యకర్తలను నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారని, ఇటీవల మద్దెలకుమార్‌ను 35రోజులు పాటు జైలు శిక్ష వేయించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జూపూడి ప్రభాకర్ మాదాసి వెంకయ్య, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఆళ్ల రవీంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, జడ్పిటిసి సైకం శారద, మాజీ ఎమ్మెల్యే కసుగుర్తి ఆదన్న, పిచ్చిరెడ్డి, కాకుమాని రాజశేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాడిపర్తివారిపాలెం సొసైటీ అధ్యక్షునిగా జ్యోతివేణు పదవీ బాధ్యతల స్వీకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని గాడిపర్తివారి పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా జ్యోతి వేణు, మెంబర్లుగా మనిమేలా అంకమ్మ రావు, ముప్పానేని తిరుపతి స్వామిలను ఇంచార్జి సి. ఇ. ఓ.,ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమం లో గమిని ప్రసాద్, మందలపు రామాంజనేయులు, నారిపెద్ది వెంకటరావు, గమిని కిష్టరావు, గంగినేని సుధాకర్ రావు, గమిని ఆంజనేయులు, బెల్లకొండ రామచంద్ర రావు మనిమేల అంజయ్య, గాడిపర్తి లక్ష్మి నారాయణ,గాడిపర్తి వారి పాలెం, ఇలపావులూరు, శివ రామ పురం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు ఆర్టీసీ డిపోలో బ్యాగులు దొంగిలించే వ్యక్తి అరెస్ట్

### పది ల్యాప్‌టాప్‌లు, నగదు స్వాధీనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఆర్టీసి బస్‌స్టాండ్‌లో బస్సుల్లో ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు దొంగలించే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి వద్ద నుండి 10ల్యాప్ టాప్‌లు, నగదును స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సిఐ నాగరాజు తెలియేశారు. ముద్దాయి అయిన కందుకురుకు చెందిన వీసా రమేష్ బాబు అనే వ్యక్తి ప్రయాణికుడిలా బస్సు ఎక్కినట్లు నటించి ప్రయాణికులు సీట్లో లేకుండా బ్యాగులు మాత్రమే సీట్లు ఉన్నచోట, అతని దగ్గర ఉన్న ఖాళీ బ్యాగ్ పెట్టి, చాకచక్యంగా వారి బ్యాగ్ దొంగిలించే వాడు. ఈ విధంగా గత రెండు సంవత్సరాల నుండి ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో నేరాలు చేస్తూ బ్యాగులను దొంగిలించేవాడు. ఈ క్రమంలో ఈనెల 5 వ తేదీన సుమారు 12:30 గంటల సమయంలో ఒంగోలు ఆర్టిసి బస్టాండ్ వద్దకు విజయవాడ నుండి తిరుపతి వెళుతున్న బస్సులో సుధాకర్ అను అతని బ్యాగును బస్సులో పెట్టి ఆర్టీసీ బస్టాండ్‌లో వాటర్ కొరకు దిగగా ముద్దాయి వీసా రమేష్ బాబు బేగ్ దొంగిలించి, అందులోని రూ 5 వేల రూపాయలు, విలువైన పత్రాలు దొంగిలించాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అన్నీ కోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయి విసా రమేష్ బాబు (51) కందుకూరు పట్టణానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేశారు. వివిధ కేసులకు సంబంధించిన 10 లాప్టాప్‌లు, రూ 1000 డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు వన్ టౌన్ సిఐ వై. నాగరాజు, ఎస్ఐ ఎం. సువర్ణ, కె. సురేష్, ఏఎస్ఐ ఎం. సాయి, హెచ్‌సి జీ. విజయ్, కానిస్టేబుళ్ళు ఎం. అనిల్‌లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

# దేవాదాయ శాఖ భూమిలో అక్రమ ఇసుక తవ్వకాలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని నత్తల వారి పాలెం శివారులోని శ్రీ రాజ్య లక్ష్మి సమేత నరసింహ స్వామీ దేవాదాయశాఖ 481/10 సర్వే నెంబర్ లో గల భూముల్లో రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక మట్టి మాఫియా త్రవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ ఇసుక మాఫియాకు అల్లూరు దేవాదాయ శాఖ అధికారులు అండదండలు పుష్కలం గానే ఉన్నాయని ముడుపులు బాగానే మొట్ట చెబుతున్నారని పలువురు తీవ్రంగా ఆరోపిస్తూ దేవాదాయ శాఖ అధికారులు తీరు పై మండిపడుతున్నారు. ఖాజీపాలెం దేవాదాయ శాఖ భూమిలో త్రవ్వకాలు జరిపి తెలుగు దేశం పార్టీ పేరు చెప్పుకొంటూ ఓ చోటా నాయుడు అసైన్డ్





భూమిలో నిర్మించిన గోకులం షెడ్డులో మెరక తోలి జేబులు నింపుకుంటన్నడు అని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పుడు అల్లూరు దేవాదాయ శాఖ భూమిలో అధికార పార్టీ పేరుతో నాయకులు కొందరు ఏకంగా తలుపులు తెరిచే దోచుకుంటు న్నారని గ్రామ ప్రజలు చెవులు కోరుకోంటున్నరు

ఇంత జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారా అని కొందరు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకొన్నారు అన్న చందంగా తయారయింది ట్రాక్టర్ మట్టిని రూ. 2 వేలు నుండి రూ. 2,500 పై చిలుకు అమ్ముకొని సోమ్ము చేసుకుంటు న్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు లక్ష్మి నరసింహ స్వామీ కే శఠగోపం దేవాదాయ శాఖ భూమి 481/10 సర్వే నెంబర్ లో గల భూమిలో అక్రమ త్రవ్వకాలు నిర్వహించిన ఏ నాయకుడు అయినా అధికారి అయినా ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోని తిరిగి దేవాదాయ భూముల్లో ఇసుక మట్టిని రికవరీ చేయాలని గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.



## ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లాయపాలెంలో ఆదివారం ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్న కొందరి పేర్ల మీద ప్రతిరోజు ఉపాధి హామీ పని పథకంలో హాజరు వేస్తున్నట్లు మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ ఆరోపించారు. అనంతరం దానిపై అధికారులకు ఆధారాలు అందించారు. ఇలా చేయడం వలన వచ్చిన నగదులో 50శాతం క్షేత్ర సహాయకులు తీసుకున్నట్లు ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## కంటి ఆపరేషన్లకు 96 మంది తరలింపు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో 96 మంది కంటి ఆపరేషన్లకు మొదటి విడతగా శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఈనెల 19న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్‌కు వెళ్ళిన వారు తిరిగి 29వ తేదిన కనిగిరికి రానున్నారు. అదేరోజు రెండవ విడతగా ఆపరేషన్లకు తీసుకెళ్లనున్నారు.



## అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: దేశ అణు, శాస్త్రీయ రంగాలకు దిశానిర్దేశం చేసిన మహా మనిషి, ప్రజల రాష్ట్రపతి డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మండలంలోని మసీదు పేట నందు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇ కార్యక్రమనికి విచ్చేసిన ఎండి జియాపుల్ హక్కు పఠాన్ బాబు మాట్లాడుతూ నిస్వార్థ సేవ, అంకితభావం, దేశభక్తి నిజమైన అర్థాన్ని ఏపీజే అబ్దుల్ కలాం సేవల్లో చూడోచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, షేక్ సాదిక్, షేక్ నాగుర్, బాలాజీ, షేక్ షాహుల్, టౌన్ ప్రెసిడెంట్ ఈసుబ్, ఎంఐఎం మండల అధ్యక్షుడు పఠాన్ సుబాని పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలిఅడుగు'లో వెంగయ్య, మన్నేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సంవ త్సర పరిపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నే పల్లి శ్రీనివాసులు అన్నారు. తెలుగు దేశం అధిష్ఠానం అదేశాల మేరకు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూచనల తో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ఆదివారం మండలంలోని అరివేముల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నికల హామీల అమలుపై కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, సయ్యద్ పాచ్చాసాహెబ్, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), సయ్యద్ రహిమాన్, కె.సత్యం, తిరుపతిరెడ్డి, బసవయ్య, సుబ్బారెడ్డి, కోటగిరి ప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్నప్పటికీ సమస్యలపై పట్టీపట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని ఎన్జీఓ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కనిగిరి తాలూక నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సాధారణ సమావేశం స్థానిక సంఘ భవనంలో ఆదివారం జరిగింది. అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ 12వ వేతన సవరణను( పే రివిజన్) కమిషన్ గడువు దాటి 24 నెలలుగా గడిసిందన్నారు. పీఆర్సీ కమిషనర్ నియామకాన్ని వెంటనే చేపట్టాలని, పెండింగ్ డీఏలు మంజూరు చేయాలని, ఇన్టీరియం రిలీఫ్ (ఐఆర్ ) ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు, జీపీఎఫ్ మొత్తాలు, సరెండర్ లీవ్ పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల నుండి నెలసరి ప్రీమియం కడుతున్నప్పటికి హెల్త్‌కార్డులు సక్రమంగా పనిచేయడం లేదని నగదు రహిత వైద్య సదుపాయాలను అందించేవిధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న అన్నీ శాఖలలోని అన్నీ పోస్టులను భర్తీ చేయాలని ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సహా అధ్యక్షులు జక్రయ్య, ట్రెజరర్ హజరత్ అలీ, ఉపాధ్యక్షులు రహమత్ బాషా, బత్తుల మల్లిఖార్జున, బి.వెంకట సుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి పివిసి కిరణ్, జి.కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాసర్ వలి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు రాంప్రసాద్, రామలింగారెడ్డి, మస్తాన్, కార్యవర్గ సభ్యులు కెటివి నరసింహారావు, జివి పద్మావతీ, గాయత్రీ, శిరీష, మహబూబ్ ప్యారి తదిరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య పరీక్షల కోసం వివిధ ప్రాంతాల నుండి వేకువ జాము నుండే వచ్చిన 1117 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. షుగర్ వ్యాధి బాధితులు ఎక్కువ సమయం వేచి ఉండ కుండా వేగంగా వైద్య పరీక్షలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి త్వరగా పరీక్షలు చేసినట్లు తెలిపారు. విస్తృత ఏర్పాట్లతో మధ్యాహ్నానికే వచ్చిన వారందరికీ వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపా ధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యా యులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.




## చదలవాడలో వైసిపి ఇంటింటి ప్రచారం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన పలు హామీల లో ఒక్క హామీని కూడా కుటమి ప్రభుత్వం నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దాది సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చదలవాడ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంపై ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని, దేశంలో ఎక్కడా అందించని విధంగా సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. మోసకారి కూటమి ప్రభు త్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున తదితరులున్నారు



## చీరాల పట్టణాభివృద్ధి కృషి: చైర్మన్ సాంబశివరావు

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునిసిపల్ ఓపెన్ ఎయిర్ ధియేటర్‌లో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యలను, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, వైస్ చైర్మన్ శీరాం రమేష్‌లను ఘనంగా సత్కరించారు. మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ వార్డులలో ప్రతి రోజు పర్యటిస్తూ పారిశుద్ధ్యం, మురుగు నీటి కాలువలు పారుదల గురించి తెలుసుకుంటున్నారు. ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో కాలువలు పునర్మినానం చేయవలసిన అవసరం వున్నది. పట్టణాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్దన్ మాట్లాడుతూ పార్టీ కోసం ఎల్ల వేళలా కృషి చేస్తూ,తన కిచ్చిన పదవి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరిస్థానన్నారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, సుభాషిణి, హెడ్ మాస్టర్ సాల్మన్, వలివేటి మురళీకృష్ణ, డి.వి.సురేష్, డా.బాబూరావు, తిరుపతిరావు, చింతా రమేష్, గుర్రం బదరీనాథ్, గుద్దంటి రమేష్ బాబు, చెక్కా నారాయణ, దరియ సాహెబ్, దేవకి సుబ్బారావు, నరసింహరావు, శివాంజనేయ ప్రసాద్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజాకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినా రాయణ, మండల టిడిపి సీనియర్ నాయకులు చింతపూడు మాజీసర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు దంపతులు, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు, నరసింహ బాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, చింతపూడు మాజీ సర్పంచ్ ముప్పాళ్ల నరసింహరాజు దంపతులు, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.





# కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు


## దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావును అభినందించిన ప్రజాప్రతినిధులు, నేతలు

## 3న ఏఎంసి చైర్మన్ పదవీ ప్రమాణ స్వీకరానికి ఆహ్వానించిన దారం

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తల సేవలను పార్టీ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని టిడిపి నేతలు అన్నారు. అందుకు నిదర్శనం దారం సుబ్బారావు అని మంత్రి డాక్టర్ స్వామి అన్నారు. దర్శి టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచనల మేరకు ఆగస్టు 3న జరగనున్న దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ దర్శి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, నాయుడుపాలెంలో మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు టిడిపి కార్యాలయంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు లోని ఎమ్మెల్యే ఆఫీస్‌లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, చైర్మన్ నివాసం వద్ద రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు ఆహ్వానించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్లలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఏఎంసి పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తప్పకుండా వస్తానని మంత్రి ఆనం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.







# సంక్షోభంలోనూ ప్రజారోగ్యానికి పెద్దపీట

### 83 మందికి రూ.59,25,059లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చేస్తున్న సహాయమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. ఆదివారం మండలంలోని తూర్పునాయుడుపాలెంలో తన నివాసంలో 83 మంది లబ్ధిదారులకు రూ.59,25,059 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఆరు ఎల్.ఓ.సి.ల రూపంలో రూ.12,25,000 ఆర్థిక ప్రయోజనం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించడం తమ ప్రభుత్వానికి ఇబ్బందిగా ఉన్నప్పటికీ వైద్యం కోసం ఖర్చు చేసుకున్న ప్రజలకు సహాయం చేయటానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో రూ.4.4 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 400 కోట్ల రూపాయలను ఈ విధంగా ప్రభుత్వం సహాయం చేసిందన్నారు. మరోవైపు వైద్య రంగాన్ని బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో సిబ్బందిని నియమించి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. గుండె పోటు వచ్చిన వెంటనే స్టెమీ ద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయమే దీనికి నిదర్శనమని అన్నారు.

# భూగర్భ నీటి మట్టాల పెంపుపై చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశంలో భూగర్భ నీటి మట్టా పెంపుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో గత 5 సంవత్సరాలలో భూగర్భ నీటిమట్టాలు పెంపుదలకు ప్రభుత్వ చర్యలు, పథకాలు, కేటాయించిన, వాడిన నిధులు, కృత్రిమ మేధస్సు తదితర సాంకేతికతలు, అవగాహన కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్ పాటిల్ వివరణ ఇచ్చారు. నీటి అంశాలు రాష్ట్రాలవని, సాంకేతిక మద్దతు, ఆర్థిక సహాయం రాష్ట్రాలకు కేంద్ర అందిస్తుందని, కేంద్ర జల్ శక్తి శాఖ జల్ శక్తి అభియాన్ పథకం, అటల్ భూజల్ యోజన పథకం, అమృత్ సరోవర్ పథకం, జల్ సంచె జన్ భగీదరి, పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకాలతో పాటు రాష్ట్రాలు వారి స్వంత పథకాలను అమలు చేయుచున్నాయని తెలిపారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు వారు నీటిమట్టాలపై నియంత్రణ, పర్యవేక్షణ చేస్తుందని, ఈ పథకాల ద్వార భూగర్భ నీటిమట్టాల పెంపు, వర్షపాతం, నీటి నిల్వ, చెక్ డామ్స్, చెరువులు, గుంటలు, కృత్రిమ నిర్మాణాలు నీటి డిమాండ్ తగ్గింపు, భూగర్భ జలాల నిర్వహణ, నీటి వినియోగ సామర్థ్యం పెంపు మొదలగు వాటిపై కృషి చేస్తాయని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో దేశం మొత్తంలో నీటిమట్టాలు పెంపు తరితర పనులకు జల్ శక్తి అభియాన్ పథకం క్రింద రూ. 1,18,08,039 లక్షల ఖర్చు చేయబడగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.9,81,411 లక్షల ఖర్చు చేయబడ్డాయని తెలిపారు. భూగర్భ జల సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించుటకు వర్క్ షాపులు, ప్రచార, స్థానిక ప్రజల పరస్పర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# వైద్యశాఖలో విప్లవాత్మక మార్పులు

### ప్రభుత్వ వైద్య పథకాలతో పేదలకు మెరుగైన వైద్యసేవలు

### రాజేష్ చిల్డ్రన్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ఇంటూరితో కలిసి ప్రారంభించిన మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



కందుకూరు, మేజర్‌న్యూస్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆదివారం కందుకూరులో రాజేష్ చిల్డ్రన్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్య సౌకర్యాలు అందిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలోకి రాని వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధితో ఆదుకుంటున్నారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. గత ఐదేళ్లలో వైసిపి వైద్య శాఖను వెంటిలేటర్‌పై ఉంచి పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ప్రజలు ఆస్తుల్ని



దోపిడీ చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో వైద్య శాఖ వెంటిలేటర్‌పై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్య శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

# నాడు వెలవెల.. నేడు కళకళ

### ఎమ్మెల్యే ఏలూరి కృషితో కొమ్మమూరు పనుల పరుగు

### కోట్లాది వ్యయంతో కాలువలు ఆధునీకరణ

### నూతన షట్టర్ల నిర్మాణం, గుర్రపు డెక్క తొలగింపు

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



పర్చూరు, మేజర్‌న్యూస్: కృష్ణా వెస్ట్రన్ డెల్టా పరిధిలోని చివరి ఆయకట్టు ఉన్నా పర్చూరు నియోజక వర్గం లోని కొమ్మమూరు కాలువ ఆధునీకరణ పనులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో పరుగులు తీస్తున్నాయి. పర్చూరు నియోజకవర్గం ధాన్యాగార మండలాలైన కారంచేడు, పర్చూరు, మరియు " చిన్న గంజాం మండలంలోని చివరి ఆయకట్టు భూములు సుమారు 40 కిలోమీటర్ల ప్రవహించి భూములను సస్యశ్యామలం చేస్తుంది. దశాబ్దాలు తరబడి ప్రధాన కాలువలకు వాటి ఉపకాలవలకు ఎలాంటి మరమతులు లేకపోవడంతో నీరు చివరి భూములకు అందడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో కాలువలు ఆధునికరణ పనులు చేపట్టి చివరి ఆయకట్టు రైతుకు నీరు అందించేలా కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుంది. చిన్నగంజాం మండలంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరిన రాజు బంగారు పాలెం హెడ్ స్లోయిస్(సంతరావూరు) వద్ద రూపాయలు 90 లక్షలతో పునర్నిర్మాణానికి నూతన షట్టర్లు ఏర్పాటు పట్టడం జరిగింది. అలాగే ఉప్పుగుండూరు ప్రాంతంలో ఐదు లక్షలతో నూతన షట్టర్లు, అలాగే కొమ్మమూరు మెయిన్ కెనాల్ లో గుర్రపు డెక్క జంగిల్ తొలగింపునకు రూ. మూడు కోట్ల మంజూరు చేయడం జరిగింది. సాగునీటి సంఘం ఆధ్వర్యంలో కొమ్మమూరు కాలువ 81 కిలోమీటర్ల నుంచి 112 వరకు జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాలువలు ఆధునికరణ పనులతో కొమ్మమూరు కెనాల్ చివర ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి: సిఐటియు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు గిద్దలూరు మండల విస్తృత సమావేశం ఆదివారం యుటిఎఫ్ కార్యాలయం నందు జి.విశ్రాంతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రజల పైన విపరీతమైన భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో చేద్దైన స్మార్ట్ మీటర్లు. నేడు తీపెలా ఎలా అయ్యాయని అన్నారు. సామా న్యులకు షాక్ ఇచ్చి, అదానీకి మేలు చేకూర్చే స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటూ యువ గళం పాదయాత్రలో చెప్పిన లోకేష్ ఇప్పుడు నోరు మెదపకపోవడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. ట్రూ అప్ చార్జీలు అదనపు చార్జీలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతుల్లోకి వెళుతుందని అన్నారు. గృహ, వ్యవసాయ అవసరా లకు విద్యుత్‌ను కొని వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య, సిఐటియు మండల కార్యదర్శి బి.నరసింహులు, వివిధ సంఘాల నాయకులు పి.సాయి లక్ష్మి, మేరీ, డి.రంగయ్య, పాపయ్య, డి.థామస్ పాల్గొన్నారు.



## భారతదేశంలో గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

రేపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశంలో మిస్సైల్ మెన్ గా పేరు ఘటించి దేశానికి ప్రథమ పౌరుల సేవలు అందించిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని పట్టణ వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కరేటి శేషగిరి అన్నారు. ఆదివారం అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రేపల్లె పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కరేటి మాట్లాడుతూ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అంటూ భారత యువతను తట్టి లేపిన మహా పురుషుడుఅబ్దుల్ కలాం అని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి, నిగర్వి, నిరాడంబరుడు శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం తనదైన వ్యక్తిత్వం, ప్రసంగాలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారని వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాలు ఓబెద్ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, మాజీ కాపు కార్పొరషన్ డైరెక్టర్ చిమటా బాలాజీ, అబ్దుల్ కుద్దుస్ ,వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపు ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారిని ఆత్మీయ పలకరింపు ద్వారా వారిలో మనోధైర్యాన్ని కల్పించే లక్ష్యంగా మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలు కొనసాగుతాయని అన్నారు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ కరణం రవీంద్రబాబు. బాపట్ల మండలంలోని సూర్యలంక రోడ్డులో గల అడవి పంచాయతీ నగర వనం లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం విహారయాత్ర కార్యక్రమం ఆహ్లాద వాతావరణం లో నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ బి శరత్ బోస్ సభ్యుల చేత యోగ సాధన చేయించారు. అనంతరం కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు సంస్థలో జరిగిన కార్యక్రమాల వివరాలు సభ్యులకు తెలియపరచి భవిష్యత్ కార్యక్రమాలపై సభ్యులకు వివరించారు. కోశాధికారి చెన్నంశెట్టి కేశవులు సభ్యత్వ నమోదు జమ ఖర్చులు వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ కర్ణం రవీంద్రబాబు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారిని ఆత్మీయ పలకరింపు ద్వారా వారిలో మనోధర్యాన్ని కల్పించాలని సభ్యులను కోరారు. తదుపరి అత్యాక్షరి పొదుపు కథలు కంబోలా లాంటి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జోత్స్నా దేవి షబీర పూర్ణ లు మానవత గురించి ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో సంస్థ గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు పంగులూరి హరిబాబు, సంయుక్త కార్యదర్శి మోదడుగు సూరిబాబు, డైరెక్టర్లు కోలా సుబ్బారావు తోట రామాంజనేయులు జివిఎల్ మోహన్ గౌడ్ మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు కర్పూరపు మంజులత నల్లమోతు శ్రీలక్ష్మి చెన్నం శెట్టి శ్రీదేవి శాంతి కోలా పద్మజ బొమ్మిశెట్టి అనంత కుమారి నాగవరపు ప్రసన్నలక్ష్మి ఇనగంటి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించిన టిడిపి నేత శ్రీనివాసవర్మ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆగస్టు నెల మూడవతేదీ మండల కేంద్రమైన సిఎస్‌పురం వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) కౌన్సిల్ సమావేశం కరపత్రాలను ఆదివారం మండలంలోని చింతపూడు గ్రామంలో టిడిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, జివిఆర్ ట్రస్టు నిర్వాహకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధ్వర్యంలో విద్యాభివృద్ధికి కృషిచేస్తు న్నట్లు అదేవిధంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యతో సాధ్యమని అందుకు ఉపాధ్యాయులు కృషిచేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.శ్రీని వాసవర్మ, ఎపిటిఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, యస్.యం.షరీఫ్, ఖాజా రంతుల్లా, మల్లికార్జునరాజు, చంద్రశేఖర్, బి.శివప్రసాదాచారి, యం.ప్రసాద్, బి.చిన్ననా రాయణ, జి.పుల్లయ్య, యన్.గాంధీ, బత్తుల రవీంద్ర, బి.విష్ణు,అహ్మద్, వై.శ్రీనివాసులు, నరసయ్య, మస్తాన్ వలి, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# మూడో రోజుకు చేరిన శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రావణ మాస పూజలు ఆదివారం నాటికి మూడవ రోజుకు చేరాయి. భట్టిప్రోలు గ్రామ పంచాయతీ శి వారు అద్దేపల్లి గ్రామానికి చెందిన కొన్నిపాటి చిదంబరరావు-భానుమతి దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షి అమ్మవారి అర్చన మరియు చంద్ర శేఖర అష్టకము, పాదార వింద శతక పారాయణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ కామాక్షి అమ్మవారు దారిద్రము బాధ నంది దరిద్రులను రక్షించు టయందు కల్ప వృక్షమై,చీకటిని పారద్రో లుటలో నేర్పరియైన అమ్మ పాదకమలములను ఆశ్రయించా లన్నారు. కార్యక్రమములో మాటూరు స్వరూప రాణి, మానెపల్లి శైలజ కుమారి,మద్దుల నళిని, మాటూరు గృహ లక్ష్మి,చన్న గిరి శారద,తూనుగుంట్ల వాణి, కూ రాళ్ళ సైదేశ్వరి,కమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



## ప్రతి సామాజిక వర్గానికి స్మశాన భూమి అవసరం

రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో నివసిస్తున్న ప్రతి సామాజిక వర్గానికి స్మశాన భూమి చాలా అవసరం అని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. ఆదివారం రేపల్లె మండలం,పేటేరు గ్రామ పంచాయతీలో ఎస్సీ స్మశాన వాటిక అంబేద్కర్ నగర్ ప్రజలకు సర్వేనెంబర్ 374 లో గల ఇరవై సెంట్లు విస్తీర్ణం కలిగి ఉన్న భూమిని అంబేద్కర్ నగర్ ప్రజలకు స్మశాన వాటిక నిర్మించడం జరిగినది గత ప్రభుత్వంలో అప్పటి



రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహాయ సహకారంతో పట్టా ఇప్పించడం జరిగిందని సమాజానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి నేడు సొంత సామాజిక వర్గానికి సొంత నిధులతో స్మశాన భూమికి ఫెన్సింగ్ షెడ్ లెవలింగ్ గేట్లు అన్ని ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి రవి కిరణ్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ గ్రామ ప్రజలు అంబేద్కర్ నగర్ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత స్వచ్ఛంద సంస్థను ప్రోత్సహిద్దాం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మానవత విలువలతో కూడిన స్వచ్ఛంద సంస్థను ప్రోత్సహిద్దాం సేవలో పాల్గొందామని తూనుకుంట్ల వెంకట సుబ్బారావు అన్నారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపం అందు మానవత సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇనకొల్లుపోలీసు రావు అధ్యక్షుల వహించగా స్థానిక సభ్యులు హాజరై సేవా కార్యక్రమాలు, సభ్యత నమోదు మొదలు కార్యక్రమాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల రామ్మోహన్ రావు, బి సాంబయ్య, ఆట్ల బాలాజీ రెడ్డి, తూనుగుంట్ల లలిత, కూనం కృష్ణ బాపట్ల మానవతా ప్రతినిధులు వంకాయలపాటి హరిబాబు, పంగులూరి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎండువారిపాలెం, గణపవరం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా అనుసముద్రము మేడపి ఎండూరివారిపాలెం, గణపవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఆయా గ్రామాల రైతులతో గ్రామవ్యవసాయ శాఖ సహాయకునితో గ్రామాల్లోని పంట భూముల్లోకి వెళ్లి పంటలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చే కార్యక్రమాన్ని ఏవో సంగమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ కాలువ పరిధిలోని ఆయకట్టు భూముల్లో వరి సాగుకు రైతు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రస్తుతం సాగుచేసిన మినుము మొక్కజొన్న పత్తి లాంటి పైర్లను సంగమేశ్వర్ రెడ్డి తన శాఖలోని సిబ్బందితో వెళ్లి రైతులకు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులందరిని సమావేశపరిచి పంటలపై ఎరువులు వాడకం తెగుళ్ల నివారణకు క్రిమిసంహారక మందులు ఏ మోతాదులో పిచికారి చేయాలో పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఏవో సంగమేశ్వర్ రెడ్డి వెంట వ్యవసాయ సహాయకులు మస్తాన్ నాయక్, రైతులు గుంటక వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోవిందయ్య చల్ల వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.